


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 2 ఏప్రిల్ 2025 పేజీలు 8





## దర్శి అభివృద్ధికి సహకరించండి

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ విన్నపం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంను అభివృద్ధిలో అగ్రగామి నిలబెడదామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలంలోని గొల్లపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రజావేదిక కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర విధ్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు మర్యాద పూర్వకంగా కలిసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కలిశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమల్లో భాగంగా అన్న కాంటీన్ ఏర్పాటు, రోడ్లు విస్తరణ పనులు, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణాన్ని ముందుకు తీసుకువెళ్ళడం తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి వివరించారు. అదేవిధంగా దొనకొండలో సోలార్ పార్క్ ఏర్పాటు చేయడం పట్ల లక్ష్మి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి తెలిపారు.

## కుంచేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు రూ. 3 వేల పెన్షన్ ను అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటింటికి వెళ్లి అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కుంచెపల్లి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పేరం చిన్న గోవిందరెడ్డి, బాదం రవి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్



పొదిలి, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఏడాది పొగాకు రైతులకు సాగుపతులు పెరిగిపోయాయి అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన పొగాకు వ్యాపారులు కనీసం 30 వేల మద్దతు ధర ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం నాణ్యమైన పొగాకును 24వేల నుండి 25వేల వరకు వ్యాపారాలు కొనుగోలు చేస్తున్నారని, దీంతో పొగాకు రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పొగాకు రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని చంద్రశేఖర్ కోరారు.

## నేడు కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: ఎ.పి.టి.ఎఫ్ పిలుపు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఫ్యాప్టో సంఘం పిలుపుమేరకు ఈ నెల 2వతేదీ మధ్యాహ్నం 3గంటలకు ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబందించిన మొండి బకాయిల సాధన కొరకు, విద్యారంగ సమస్యల సాధన కొరకు జిల్లా ఫ్యాప్టోశాఖ ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమంలో వందలాది సంఖ్యలో జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్స్ పాల్గొని విజయవంతం చేయాలని ఫ్యాప్టో, ఎ.పి.టీ.ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, జిల్లా ఏపిటీఎఫ్ నాయకులు టీ.పాండు రంగస్వామి తెలిపారు.

# పండుగ వాతావరణంలో పింఛన్‌లు పంపిణి

### పింఛన్ దారులకు నగదు అందచేసిన ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: పేదలు లేని సమాజమే కూటమి ప్రభుత్వం ద్యేయమని, పి 4 పేదలకు వరం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ పింఛన్ పంపిణీలో భాగంగా మండలంలోని నాయుడు పాలెం గ్రామంలో మంగళవారం దర్శి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్గొట్టిపాటి లక్ష్మి పింఛన్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సరికొత్త ఆలోచనతో ఒకనాడు గ్రామాలు అభివృద్ధి చెందేందుకు జన్మభూమి స్ఫూర్తిని ప్రజల్లో కలిగించి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారు. నేడు పేదరిక కుటుంబాలు ఉండకూడదని సంపన్నులు పేదవారిని దత్తత తీసుకొని వారి ఆర్థిక అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పాటు నివ్వాలన్న సరికొత్త ఆలోచనతో పి 4 అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల అమలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు.

**పింఛన్ల పంపిణీ...**

ఎన్టీఆర్ భరోసా కింద ఇస్తున్న పింఛన్ల పంపిణీని రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ పింఛన్‌దారుల చేతికి ఒకటో తేదీన సొమ్మును అందించాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయాన్ని అమలు చేయడంలో మనం విజయం సాధిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒకటో తేదీ ఆదివారం అయితే ముందు రోజునే పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుంది. ఈనెల 30వతేదీన ఆదివారం పైగా ఉగాది పర్వదినం కావడంతో బ్యాంకులు పనిచేయవు. 31వతేదీన రంజాన్ పండుగ సందర్భంగా కూడా బ్యాంకులకు సెలవే. దీంతో 30, 31వ తేదీన బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసేందుకు అవకాశం లేదు. ఏప్రిల్ ఒకటో తేదీన డ్రా చేస్తే పంపిణీని ప్రారంభించేందుకు రెండో తేదీ అవుతుంది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తారు.

**పీ4 విధానం...**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరొక అద్భుతమైన సంస్కరణకు శ్రీకారం చుట్టారు.అదే పీ4 విధానం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్‌నర్‌షిప్ (పి-4) విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉగాది పండగ రోజున ప్రారంభించారు. 'స్వర్ణాంధ్ర విజన్-2047' లక్ష్య సాధనకు పి-4 ఒక తిరుగులేని ఆయుధంఅని డాక్టర్ లక్ష్మి అన్నారు.

ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను నాయుడు పాలేం మాజీ సర్పంచ్ బద్రి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నిడమానూరి శ్రీను, చౌదరి, చావా బ్రాహ్మయ్య, ఇందూరి పిచ్చిరెడ్డి, శంకరాపురం, వేముల సర్పంచ్‌లు కూరపాటి నారాయణ స్వామి, గజ్జెల సుబ్బారెడ్డి,మాజీ యంపిటిసి సుంకర రాఘవరెడ్డి, టిడిపి నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, కట్టా వెంకం బొట్లు, తాళ్ల ఇంద్ర సేనరెడ్డి, గుడాల సాంబశివ రెడ్డి గ్రామ టిడిపి నాయకులు వివిద హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉగాది జాతీయ సేవా పురస్కారం అందుకున్న "డా.మద్దాళి"



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కళ కోసం బతుకుతూ కలల ను ఆదరించాలని ఉద్దేశంతో సాహిత్య రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన చీమకుర్తి కు చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవ సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావు ఆధ్యాత్మిక రంగం మరియు ధర్మ పరిరక్షణ అలాగే మానవీయ విలువలు సామాజిక సేవ ఇతరత్రా రంగాలలో ఆయన చేస్తున్న కృషికి నిదర్శనంగా అరుదైన పురస్కారాలను విశ్వవసు నామ సంవత్సరం ఉగాది పురస్కారాలలో కళాసేవ జాతీయ పురస్కారం అందుకోవటం జరిగింది సాహిత్య సాంస్కృతిక రంగాలతో పాటు ఆధ్యాత్మిక భక్తి భావంతో కూడిన కార్యక్రమాల రూపకల్పనలో డాక్టర్ మద్దాళికీ ఈ పురస్కారంలను అందజేశారు ముఖ్యఅతిదులుగా. వేద పండితులు ఎం మురళి అలాగే 10 శిష్య బృందం అలాగే అవధానులు, జూటూరీకృష్ణమూర్తి ఎల్ సి ఈ ఎస్ కళానిలయం వ్యవస్థాపకులు బుచ్చి స్వరరావు. డాక్టర్ కొలకలూరి రవిబాబు ప్రముఖ న్యాయవాది శ్రీనివాస ప్రసాద్. అలాగే సామాజికవేత్త మౌర్య. డాక్టర్ మద్దాలి మాధవరావును ఘనంగా సత్కరించారు. శ్రీ అభయ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేద పండితులకు పంచాంగాలను, పట్టు వస్త్రాలతో డాక్టర్ మద్దాలి మాధవరావు ఘనంగా సన్మానించారు. ఎల్ సి ఎస్ ఫౌండేషన్ సెక్రెటరీ బు చ్చే స్వరరావు ఆలయ సిబ్బంది తదితరులు హాజరైనారు. అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవ సంస్థ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సేవ సంస్థ ఆధ్వర్యంలో చీమకుర్తిలోనీ పోలీస్ స్టేషన్ సెంటర్లో ఘంటసాల విగ్రహం పక్కనే గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. అలానే ప్రతి ఒక్కరూ సమాజ సేవ వైపు దృష్టి పెట్టాలని అప్పుడే మంచి సమాజం తయారవుతుందని డాక్టర్ మద్దాలి మాధవరావు అన్నారు.

## విజయశ్రీలో రాయితీపై పేదలకు వైద్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి మరియు విజయశ్రీ హస్పిటల నిర్వాహకులు డా.డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హస్పిటల్‌లో ప్రతి నెల 1వ తారీఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50శాతం రాయితీతో అందించే వైద్య పరి క్షలు 40మంది ఉపయోగించుకున్నారు. వీరిలో 40 మంది ఒ.పి విభాగంలో రాయితీ పొందారు. దీర్ఘకాలిక అన్న వాహిక, జీర్ణా శయం సమస్యలు ముఖ్యంగా అల్సర్ (పుండు), క్యాన్సరు వ్యాధి నిర్ధారణ పరీక్ష (గ్యాస్ట్రో స్కోపి)ను 21 మంది వినియోగించుకున్నారు. ప్రతి నెల 1వ తారీఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50శాతం రాయితీ, వికలాంగులకు ప్రతి రోజు (గుర్తింపు కార్డు చూయించి) 50శాతం రాయితీ కలదు, ప్రతి నెల 2వ శనివారం హెపటైటిస్ బి,సి వ్యాధులకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు చేయబడునని హెపటైటిస్ బి వ్యాక్సిన్ రాయితీపై వేయబడునని తెలిపారు.

## జిల్లాలో చీమకుర్తి మున్సిపాలిటీకి ప్రథమస్థానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమ కుర్తి పురపాలక సంఘం 2024-2025 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను డిమాండ్ 3.34 కోట్లు గాను కలెక్షన్ 3.11 కోట్లు 93% శాతం వసూలు చేసి జిల్లాలో చీమకుర్తి మున్సి పాలిటీ ప్రథమస్థానం సాధించారు. ఆస్తి పన్ను వసూలు చేయుటకు సహకరించిన చీమకుర్తి పురపాలక సంఘం ఇండోర్ అవుట్ డోర్ సిబ్బందికి సచివాలయ సిబ్బందికీ మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పేదలకు చేయూత ఎన్‌టిఆర్ భరోసా

### – మాజీ ఎమెల్యే పాపారావు –

దర్శి, మేజర్‌న్యూస్: పేదలకు చేయూత ఎన్.టి.ఆర్ భరోసా అని మాజీ ఎమెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దర్శి పట్టణంలోని 16వ వార్డులో పెన్షన్లను దర్శి మాజీ శాసన సభ్యులు. నారప శెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య పంపిణి చేశారు. టిడిపి నాయకులు యాదగిరి వాసు సంఘు తిరుపతిరావు, జీ.స్టీవెన్, ఇత్తడి దినకర్, నక్క రంగా, జూపల్లి కోటేశ్వర రావు, నారపుశెట్టి మధు, బెల్ల శ్రీనివాసరావు, ఊరుబిండి మధు, టిడిపినాయకులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం




-మంత్రి గొట్టిపాటి రవికుమార్
-అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్
-పేద ప్రజలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం
-దళిత కాలనీలో స్వయంగా పెన్షన్ పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు చేస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పంగులూరు మండలంలోని భగవాన్ రాజుపాలెం దళిత కాలనీలో మంగళవారం ఉదయం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, పలువురికి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలను ఆదుకునేందుకు ఒక్కరోజులోనే వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచి, పేద ప్రజలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం నిలిచిందని అన్నారు. పేదలకు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా దాన్ని పరిష్కరించేందుకు పూట ప్రభుత్వం నడుం బిగించిందని చెప్పారు. భగవాన్ రాజుపాలెంలో కొంతమంది వికలాంగుల పిల్లలు ఉన్నారని, కొంతమందికి కొత్తగా పెన్షన్స్ రావాల్సి ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. మొదట గ్రామంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన గొట్టిపాటి, దళిత కాలనీలో చింతలచెరువు ముక్కంటి ఇంటికి వెళుతుంటే మురుగు నీరు మొత్తం ఇంటి ముందు రోడ్డుపై ప్రవహించడం చూసి, గ్రామపంచాయతీ సెక్రటరీ అడిగారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని వారి ఆదేశించారు. చింతల చెరువు మార్తమ్మ , ముక్కంటి ఇళ్ల నిర్మాణానికి ఇనుము, సిమెంటును వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. ఆ రెండు ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. తరువాత కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లి పాఠశాలకు విద్యార్థులు ఎంతమంది వస్తున్నారు వాళ్లకు మంచి ఆహారం పెడుతున్నారా ,అని ఉపాధ్యాయులను ఆరా తీశారు. ఈ కార్యక్రమాల్లో మండల ఈ ఓ ఆర్ డి సుమంత్, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య, విద్యుత్ ఈ ఈ మస్తాన్ రావు, ఏ ఈ గోరంట్ల అనిల్ కుమార్, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, నాయకులు , కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు,

మాజీ జెడ్పీటిసి కరి వెంకట సుబ్బారావు, గొట్టిపాటి కాజా స్వామి, మురకొండ సుబ్బారావు, గొల్లపూడి ఆంజనేయులు, జాగర్లమూడి భాను ప్రకాష్, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, అమర్తపూడి ఏసోబు, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, వలపర్ల సుబ్బారావు, గరిమిడి జగన్మోహన్రావు, నార్ని శ్రీకాంత్, నార్ని సుబ్బారావు, పెడవల్లి అశోక్, బొప్పూడి నాగేశ్వరరావు, వెంకట్రావు, మాగులూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ కంచర్ల రామయ్య జన్మదిన వేడుకలు





కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ రామయ్య జన్మదిన వేడుకలు కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రామయ్య కుటుంబ సభ్యులు, బాల్య స్నేహితులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు హాజరై ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా, ముఖ్య అతిథిగా హాజరైన బెజవాడ వెంకట్ రావు మాట్లాడుతూ, "రామయ్య ఎలాంటి బాధ్యతను తీసుకున్నా, ఎల్లప్పుడూ నిబద్ధతతో ముందుకు సాగారు. జర్నలిజం రంగంలో 'ఈనాడు రామయ్య'గా గుర్తింపు పొందిన ఆయన, అనంతరం గ్రామీణ ప్రాంతంలో ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించి 'ప్రకాశం రామయ్య'గా ప్రజల గుండెల్లో నిలిచారు. ఇది ఆయన అంకిత భావానికి అద్దం పడుతుంది," అని అభిప్రాయపడ్డారు. కంచర్ల సుబ్బారావు మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే రామయ్య కృషి ప్రియులు. కళాశాల అభివృద్ధి కోసం ప్రతిరోజూ శ్రమించేవారు. విద్యార్థుల ప్రగతికి అన్నివిధాలా సహాయపడేవారు అని తెలిపారు. డాక్టర్ అదిలా బాను మాట్లాడుతూ, రామయ్య, తన భర్త డాక్టర్ ఇక్బాల్ సహాధ్యాయి. ఆయన వ్యక్తిత్వం చాలా నెచ్చెలి, విద్యార్థులకు నైతిక విలువలను బోధించే గొప్ప గురువు అని చెప్పారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ, రామయ్య విద్యా రంగానికి చేసిన సేవలు అపారమైనవి. ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా నిలిచాయని అన్నారు.

ఎంఎల్సీ, కుప్పం ఇన్‌చార్జి, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, నా రాజకీయ ప్రవేశానికి నాన్నగారే ప్రేరణ. ఆయన ఎప్పుడూ సమాజానికి మంచి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగేవారు. ఆయన చూపిన మార్గంలో నేను నడవాలని ఆయన ఎల్లప్పుడూ ప్రోత్సహించేవారు,అని తెలిపారు. కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ్ అన్నారు, మా నాన్న విద్యార్థుల పరిరక్షణ, వారి ప్లేస్‌మెంట్స్, అధ్యాపకుల సంక్షేమం పట్ల చూపిన శ్రద్ధ, ఈ కళాశాల అభివృద్ధికి మూలాధారంగా నిలిచిందని అన్నారు. ఈ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అతిథులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో వేద పండితుల ఆశీర్వచనాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. కళాశాల వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. కళాశాల మెకానికల్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ జి.వి. పున్నారావు డా. కంచర్ల రామయ్య జన్మదిన సందర్భంగా స్వర్ణ స్వయం కృషి మానసికవికలాంగుల పాఠశాలకు బియ్యం బస్తాలు అందజేసి, విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేశారు. రామయ్య పట్ల తమ అభిమానాన్ని దాతృతతో చాటి చెప్పారు. అంతేకాక, అతిథులు రామయ్యకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, శాంతి, సమృద్ధితో జీవించాలంటూ కోరుకున్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

చీమకుర్తి,మేజర్‌న్యూస్: ఆప్కాస్ రద్దు చేస్తే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమ్మె ఒప్పంద అమలు చేయాలని చీమకుర్తి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ నుండి బస్టాండ్ సెంటర్ నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పూసపాటి వెంకట్రావు, పి.ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏపిసిఓఎస్ రద్దు చేసి కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకు, దళారీ వ్యవస్థలకు అప్పజెప్పడం ద్వారా కార్మికులు తీవ్రంగా నష్టపోతారని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్మికులందరిని పర్మినెంట్ చేసి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు గత సమ్మె కాలంలో ఒప్పందాలను ఇంతవరకు అమలు చేయలేదని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్




యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ,నాయకులు పి.కోటేశ్వరరావు, ఆంధ్ర పిచ్చయ్య, గోవిందు, బి.ఏడుకొండలు కార్మికులు పాల్గొన్నారు

## మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను మంగళవారం విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,నీటి సంఘం అధ్యక్షుడు చాగంటి వెంకట్రావు, దంతులూరి వెంకట్రావులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఆముదాల పల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మార్కాపురం మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దిరాల నరసారెడ్డి, తీగదుర్తిపాడు నీటి సంఘం అధ్యక్షుడు నిడమనూరి వెంకటేశ్వర్లు (బలరాం), టిడిపి మండల యువ నాయకులు ఎనిమి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలసిన పోల్లా



పొదిలి, మేజర్‌న్యూస్: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మంగళవారం విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పోల్లా నరసింహారావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఏపీ మెడికల్ కౌన్సిల్ నెంబర్ స్వర్ణ గీత దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన పోల్లా



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నెంబర్‌గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీత, ప్రముఖ న్యాయవాది స్వర్ణ దంపతులను మంగళవారం టిడిపి జిల్లా కార్యనిర్వక కార్యదర్శి పోల్ల నరసింహారావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## పశు పెంపకములో వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

### పశుసంవర్ధక శాఖ జె డి బేబీ రాణి



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: వేసవిలో పశువుల పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి అన్నారు. మంగళవారం స్థానిక పశువైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువైద్యశాల ఆవరణలో నీటి తొట్టిని ఏర్పాటు చేయాలని, వైద్యం కోసం తీసుకొచ్చే పశువులకు దాహార్తి తీర్చుకునేందుకు ఈ నీటి తొట్టులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అన్ని పశువైద్యశాలల్లో వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి తొట్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.రాయితీపై ప్రభుత్వం ఇస్తున్న గడ్డి జొన్న విత్తనాల పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి అమూల్య, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



Reliance
Industries Limited
డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
మా యువనేతకు
స్వాగతం.. సుస్వాగతం
ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి మేరకు
సహాయ సహకారాలు అందిస్తూ...
ఎన్నికలలో చెప్పిన మాట ప్రకారం నేడు
"కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ"
కార్యక్రమానికి విచ్చేయుచున్న
రాష్ట్ర మంత్రివర్యులు,
మా యువనేత
శ్రీ నారా
లోకేష్‌బాబు గారికి
మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు
షేక్ నాయబ్ రసూల్ (బడే)
కోవిలంపాడు పంచాయితీ ప్రముఖులు, చంద్రపూర్, మహారాష్ట్ర


మా యువనేతకు
స్వాగతం... సుస్వాగతం...
ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం
అభివృద్ధి మేరకు
సహాయ సహకారాలు అందిస్తూ...
ఎన్నికలలో చెప్పిన మాట ప్రకారం నేడు
“కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ”
కార్యక్రమానికి విచ్చేయుచున్న
రాష్ట్ర మంత్రివర్యులు, మా యువనేత
శ్రీ నారా లోకేష్‌బాబు గారికి
మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు
మీ...
యారవ శ్రీనివాసులు
ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి యువనాయకులు
కనిగిరి నియోజకవర్గం



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొర్రపోలు దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని యడవల్లి సచివాలయం నందు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీధి వీధికీ తిరిగి తొట్లు, డ్రమ్ములు, నీటి ట్యాంకులు, కూలర్‌లు, ఫ్రిజ్ లు,టైర్లులో నిల్వ నీరు పారబోశారు. తద్వారా లార్వా తొలగించారు. మిగతా వాటిలో అబెట్ పిచికారీ చేయించినారు. కీటక జనిత వ్యాధులూ మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులూగురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, ప్రాదమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ రాఘవేంద్ర రావు, ఆశా కార్యకర్తలు కోటేశ్వరీ, పద్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు అందచేత



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడ వల్లి గ్రామంలో దోర్నాల మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో వెంటనే వితంతు పింఛను అలుగుల రమణమ్మకు టిడిపి నాయ కులు, సచివాలయం సెక్రటరీ అందచేశారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో తెలి యజేసిన విధంగా భర్త చనిపోయిన వెంటనే మరణ ధ్రువీకరణ పత్రం సచివాలయంలో పొందపరచగా ఎక్కడ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వెంటనే వితంతు ఫించన్‌కు అర్హులుగా చేశారని మండల టిడిపి నాయకులు తెలియజేసారు. సరిగా ఒకటోవ తారీకున అర్హులైన వృద్ధులు, వితంతు వులు, తీవ్ర ఆరోగ్యంతో బాధపడుతున్న వారికి పింఛన్ అందటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యడవల్లి గ్రామ టీడీపీ నాయకుల చేతుల మీదుగా పెన్షన్ అందుకున్న అలుగుల రమణమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయం సెక్రటరీ పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో పాదచారులు, వృద్ధుల వినియోగర్థమై పట్టణం లోని శ్రీనగర్ రెండవ లైన్ లో మూడు సిమెంట్ బల్లలు, వివిఎస్ అపార్ట్మెంట్ మెంట్ దగ్గర ఒకటి, నాగులపాడు రోడ్ లో ఒకటి మొత్తం 5 బల్లలు ఏర్పాటు చేశారు. ఈ బల్లల ఏర్పాటుకి అవసరమైన ఆర్థిక సహాయం చేసిన పట్టణ మెడికల్ అసోసియేషన్, వెలనాటి మారుతీ శ్రీనివాసరావు, బోడె%శీ%పూడి బ్రదర్స్, చుండూరి శంభయ్య లను రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు మాట్లాడుతూ స్నేహం, సేవా, సహకారం ఆశయాలతో రోటరీ పని చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ చంద్రమౌళి, నర్రా శ్రీలక్ష్మి, జాగర్ల మూడి శివకుమారి, చిన్ని కామేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌సిసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శిలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి,అంకాలమ్మ పోలేరమ్మ గ్రామదేవతల ఉత్సవాల సందర్భంగా కనిగిరి మాజీశాసనసభ్యులు కదిరిబాబురావు మరియు దాతలు, గ్రామపెద్దల సహకారంతో ప్రకాశం,నెల్లూరు జిల్లాల స్థాయి 22వ ఆర్.సి.సి.క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు.ఈపోటీలలో ప్రథమబహుమతి కదిరి ప్రకాశరావు బ్రదర్స్ 50,116 షీల్డ్, రెండవ బహుమతి మునగల ప్రవీణ్ కుమార్ రెడ్డి(అమె రికా) 30,116 షీల్డ్, మూడవ బహుమతి కదిరిరత్నం కుమారుడు శివ 20,116 షీల్డ్,నాలుగవ బహుమతి కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు 10,116 షీల్డ్ అందజేయ నుండగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షేక్ ఖాజావలి బొంబా యి జ్యూవెలర్స్ 3,116 షీల్డ్ ఇస్తున్నట్లు అదేవిధంగా దాతల సహకారంతో టోర్నమెంట్ వసతులు కల్పిస్తు న్నట్లు తెలిపారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా మానసిక ప్రశాంతతకు దోహదపడి స్నేహసంబంధాలను పెంపొందిస్తాయని క్రీడాకారులు సోదరభావంతో మెలిగి వివాదాలకు తావులేకుండా టోర్నమెంట్ విజయవంతం చేయాలన్నారు. ఈటోర్నమెం టులో మొత్తం 25జట్లు పాల్గొంటుండగా ప్రారంభమ్యాచ్ కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల జట్టు అయ్యలూరివారిపల్లె యూత్ ఫోర్స్ జట్లు తలపడగా అయ్యలూరివారిపల్లె జట్టు గెలిచింది. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, షేక్ బుజ్జి(సర్పంచ్), మునగల నారాయణరెడ్డి, యస్.రామకృష్ణారెడ్డి, ఎస్వీ నాయుడు, కదిరి రత్నం, టి.యల్.నారాయణ, యస్.సుబ్బయ్య, దుగ్గనిరోశయ్య, షేక్ ఖాజావలి బ్రదర్స్, టోర్నమెంట్ నిర్వాహ ్గకులు,శిలంవారిపల్లె యూత్ ఫోర్స్, గ్రామపె ద్దలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# పశువుల నీటి తొట్ల పనిని ప్రారంభించిన ముత్తుముల



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సర్వే రెడ్డి పల్లె గ్రామంలో పశు వైద్య శాఖ, ఉపాధి హామీ ద్వారా మంజూరైన పశువుల నీటితొట్ల పనులను మంగళవారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి మాట్లాడుతూ మండలంలో పశు వైద్య శాఖ ద్వారా ఎంపిక చేయబడిన సుమారు 28 మంది లబ్ధిదారులకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని ఒక్కొక్క తొట్టికి రూ.33వేలు ఇవ్వడం జరుగుతుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ముత్తుముల సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా రైతులకు ఎన్నో రకాల సంక్షేమాన్ని ఆయా శాఖల ద్వారా లబ్ధి చేకూరే విధంగా చేస్తుందని, వీటిని సరైన పద్ధతిలో సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి చెందాలని తెలియజేశారు. అందులో భాగంగానే ఇటీవల గోకులాలు, ప్రస్తుతం పశువులకు నీటితొట్లు అలాగే అనంతరం రైతులకు ఉపయోగపడే పనులను ఉపాధి హామీ ద్వారా ఇంకా ఎక్కువగా గుర్తించి, వారికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ఏపీవో మహాలక్ష్మి, స్థానిక నాయకులు సుబ్బారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, కోటిరెడ్డి, లక్ష్మిరెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఉపాధికల్పన లక్ష్యంగా బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ పరిధిలో వలసల నివారణ, ఉపాధి కల్పన లక్ష్యంగా యువగళం సారధి, యువనేత, రాష్ట్ర మంత్రి నారాలోకేష్ సహకారంతో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక కృషితో పి.సి.పల్లె మండలంలోని దివాకరపురం గ్రామంలో రిలయన్స్ సంస్థ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి బుధవారం ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో మంత్రి నారా లోకేష్, రిలయన్స్ అధినేత అనంత్ అంబానీ భూమిపూజ చేయనున్నట్లు కార్యక్రమానికి తెలుగుదేశం కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసం దర్భంగా కరవుపీడత ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాలు, తాగునీరు సాగునీరు వసతులు, ఇతర అభివృద్ధి పనుల మంజూరుకు కృషిచేస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసి ంహారెడ్డి నాయకత్వంలో ప్రతిఒక్కరు కలిసిరావాలని అదేవిధంగా సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు నియోజకవర్గానికి రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ రావడం గర్వకారణమని భూమి పూజను విజయవంతం చేయాలని డాక్టర్ బొమ్మనబో యిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు.

# పేస్‌లో 'స్విచ్ గేర్ అండ్ ప్రొటెక్షన్'పై గెస్ట్ లెక్చర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు "స్విచ్ గేర్ అండ్ ప్రొటెక్షన్" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల నగరంలోని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో అసోషియేట్ ప్రొఫెసర్‌గా త్రిపుల్ ఈ డిపార్ట్మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కొండూరి రమేష్ హాజరయ్యారు. ఆయన తన ప్రసంగంలో స్విచ్ గేర్ ప్రొటెక్షన్ యొక్క ఆవశ్యకతను, వాటిలో వచ్చిన కొత్త మార్పులను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, 'కరస్పాండెంట్ డాక్టర్. మద్దిశెట్టి, శ్రీధర్ మాట్లాడుతూ త్రిపుల్ ఈ విద్యార్థులకు పొటెక్షన్ సిస్టమ్ మీద అవగాహన చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జి.వి.కె.మూర్తి మాట్లాడుతూ కోర్ రంగంలో ఉద్యోగాలను ఎంచుకునే ప్రతి విద్యార్థి కోర్ రంగం గురించి, దానిలో విధివిధా నాలను గూర్చి అవగాహన తప్పనిసరి అని పేర్కొన్నారు. కాలేజీ మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపుల్ ఈ విభాగాధిపతి, కన్వెనర్ బి.నాగరాజు, కో-ఆర్డినేటర్ మోడెం. మల్లిఖార్జున, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## బీజేపీ జిల్లా అధ్యక్షులుగా 'కొండముది'

అద్దంకి, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులుగా కొండముది బంగారు బాబు నియ మితులయ్యారు . ఈ సందర్భంగా ఆయనకు పలు వురు అభినందనలు తెలిపారు. పార్టీ అధిష్టాన నిర్ణ యాన్ని శిరసావహిస్తూ బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షు లుగా నియమితులైన కొండముది బంగారు బాబు తో కలసి ఎన్నడూ లేని విధంగా అద్దంకి నియోజక వర్గానికి ఇచ్చిన ఈ గౌరవాన్ని పెంచుతామని బిజెపి యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమదాని శ్రీరామ్ అన్నారు.

## భర్త చనిపోయిన మొదటి నెలలోనే పింఛన్ మంజూరు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో నందనవనం పంచాయితీ గముళ్లపాలెంలో చిలకా వెంకట నర్సమ్మ భర్త చనిపోవడంతో ఒక నెలలోనే పెన్షన్ మంజూరు చేసి వెంటనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా ఆమెకు పెన్షన్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, జేఎల్ఎం బాలచంద్ర, వెల్ఫేర్ హర్షవర్ధన్, సెక్రటరీ నాగార్జున రెడ్డి, వార్డ్ నెంబర్ సూరిశెట్టి వెంకట శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం పరిధిలోని దోనేపూడి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్ర మంలో భాగంగా మాజీమంత్రి, వేమూరు శాసనస భ్యులు నక్క ఆనందబాబు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ 35,995లు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి యున్న శ్రీ భ్రమరాంబ మల్లే శ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ 35వేల 995 లు వచ్చినట్లు దేవస్థానం ఈవో తెలిపారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుల పర్యవేక్షణలో ఈఓ శనగవరపు కుమార్ బాబు నేతృత్వంలో, ఇన్స్పెక్టర్ ముప్పవరపు గోపి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు.ఇటీవల స్వామివారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో హుండీ లెక్కింపును నేడు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు వంశపారంపర్య సభ్యులు కొడాలి రామశాస్త్రి,కొడాలి శంకరరావు,కొడాలి పానకాలరావు,కొడాలి లక్ష్మీ కాంతారావులు, వంగర నాగేశ్వరరావు, ఆలయ అర్చకులు దండి బోట్ల తోటకూర శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



## భాజపా జిల్లా అధ్యక్షుడిగా బంగారు బాబు

బాపట్ల మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా నూతన అధ్యక్షుడుగా అద్దంకి పట్టణానికి చెందిన కొండముది బంగారు బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు సన్నారెడ్డి దయాకర రెడ్డి, యడ్లపాటి స్వరూపా రాణి, పులి కృష్ణారెడ్డి, మువ్వల రమణ, జగన్నాథ శాస్త్రి, హేమంత్ కుమార్ సమక్షంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో జిల్లా అధ్య క్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ బంగారు బాబు పేరును ప్రతిపాదించిన మీదట ఆయనను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బంగారు బాబు మాట్లాడుతూ సీనియర్ నాయకుల సలహా సూచనలు స్వీకరిస్తూ అందరినీ కలుపుకుని వెళుతూ తనదైన శైలిలో పార్టీను ముందుకు తీసుకుని వెళతానని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాల నారాయణ, మాజీ అధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, బాబూ నాగేంద్ర, కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు, కరిముల్లా, శ్రీరామయ్య, కె. శ్రీనివాస్, జిల్లాలోని అన్ని మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోని సంక్షేమం సాధ్యం: కుమారస్వామి



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం తోని సంక్షేమం అభివృద్ధి సాధ్యమని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి అన్నారు. మండలంలోని తూర్పు పాలెం పంచాయితీలో ఈ నెల కొత్తగా మంజూరి అయిన కె సంజీవమ్మ, వై నాగ సుశీల, కె సుగుణ వితంతు పింఛను లబ్ధిదారులకు కుమారస్వామి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో కొంతమంది జీవితాలలో వెలుగు నింపుతుందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సనక శ్రీనివాసరావు, మతి శీను, పూషడపు రామకృష్ణ, పంచాయతీ అధికారులు, టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జాతీయ ఖోఖో పోటీల్లో గుర్తింపు



నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయిలో పాఠశాలకు గుర్తింపు తేవటం అభినందనీయమని స్థానిక బాలయేసు ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎల్సిటాయ్, ప్రధానోపాధ్యాయులు సజ్వీలు అన్నారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో జాతీయ ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చి బహుమతులు పొందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి. యుగంధర్‌రెడ్డి, పి. జగన్మోహనరెడ్డిలను అభినందించారు. ఇటీవల హర్యానాలోని కురుక్షేత్ర ఎంఎస్ఎస్ఇసి స్కూలు, ఝూన్సా, కెకెఆర్‌లో గత నెల 24-28 తేదీల్లో నిర్వహించిన జాతీయ ఖో-ఖో పోటీల్లో ప్రతిభ కనబర్చి బహుమతులు పొంది పాఠశాలకు గుర్తింపు తేవటం సంతోషంగా వుందంటూ పలువురు అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వైవి గోపయ్య, సెక్రటరీ షేక్ మీరావలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర కి ఘన స్వాగతం పలికిన మాజీ సైనికులు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడి, 31 మార్చి 2025 న ఫ్రీడం ఫైటర్స్ బిల్డింగ్ లో ప్రమాణ స్వీకార మహోత్సవం ముగించుకొని వస్తున్న రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కు బాపట్ల లో మాజీ సైనికులు ఘన స్వాగతం పలికారు. తన సొంత గ్రామమైన నల్లమోతు వారి పాలెం లో మహిళలు అభిమా టనులు హారతులు పట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ సైనికుల ఆధ్వర్యంలో షుమారూ ఆరు కిలోమీటర్ల మేర వూరేగింపుతో తాండ్ర సాంబశివరావు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదలతో ఆద్యంతం ఆహ్లాదకరంగా శాంతియుతంగా క్రమశిక్షణ తో మాజీ సైనికులు, తాండ్ర అభిమానులు ర్యాలీ నిర్వహించి బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురంలోని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయానికి చేరుకోగానే ర్యాలిని ముగించారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, సెక్రటరీ షేక్ కరిముల్లా, జాయింట్ సెక్రటరీ ఆసోది రామకృష్ణా రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి, ముఖ్య సలహాదారులు తోట దుర్గారావు, షేక్ నిజాము ద్దీన్ లు, సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ వి కృష్ణా రావు, సహా మాజీ సైనికులు తాండ్ర అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేయటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజలకు మంచి చేయటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం గిద్దలూరు మండలం, తిమ్మాపురం గ్రామంలో పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమం, నియోజకవర్గాల అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తుందని, ప్రతీ నెల 1వ తేదీన ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు పంపిణి చేస్తున్నామన్నారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, గిద్దలూరు జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మండలం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించరాదు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం నందు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం మురళి మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను పర్మినెంట్ చేయకుండా ఆప్కాస్‌లో చర్చి కార్మికులను మోసం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలే వచ్చిన తర్వాత ఆప్కాస్‌ను రద్దు చేసి మరల ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెప్పే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఏజెన్సీలకు అప్పజెప్తే కార్మికులకు పిఎఫ్, ప్రతినెల మొదటి వారంలో జీతం జమ చేయకుండా ఇబ్బందుల గురి చేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనన్ని మార్చుకొని వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పి.పాపయ్య, ఐ.చంటయ్య, డి.రంగయ్య, పి.రవి, కె.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజకు తరలిరావాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పిసిపల్లె మండలంలోని దివాకరపురం గ్రామంలో నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో యువనేత, మంత్రి నారాలోకేష్, రిలయన్స్ అధినేత అనంత్ అంబానీ, రాష్ట్ర మంత్రులు బుధవారం పాల్గొంటున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమాన్ని మండలం నుండి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్య దర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్య దర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, యన్.సి. మాలకొండయ్య, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, బొబ్బూరి రమేష్, ఏ.రామకృష్ణంరాజు, కె.వెంకటకొండయ్య, చావా శేఖర్, కె.తిరపతయ్య, కొత్త బాబు, కె.ప్రసాద్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా, సామజిక పెన్షన్ పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సూచనలతో దోర్నాల మండలంలోని హసన్ బాద్ గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూడాలనేది చంద్రబాబు నాయుడు లక్ష్యం. వలస కూలీలు ఇబ్బందులు పడకూడదని మూడు నెలల పింఛన్ ఒకేసారి ఇస్తున్నమన్నారు. భర్త చనిపోయిన మహిళలకి వెంటనే పింఛన్ అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కువ మొత్తంలో పింఛన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు.సచివాలయ 3 సిబ్బంది సునిత, శ్రీనివాస్‌తో కలిసి ఉదయం 6 గంటల నుండి ఇంటింటికీ తిరిగి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈదర కోటిలింగం, బుస్స నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని 11వ వార్డు, 14వ వార్డు,16వ వార్డులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,చీరాల గోవర్ధన్ రెడ్డి,సూరగాని శేఖర్, శ్రీనివాసరావు, సురేష్,నర్రా వీరాంజనీలు,బీమా కోటేశ్వరరావు,పసుపులేటి శివ,కొటికలపూడి నాగేశ్వరరావు,సుబ్బారావు, తిరుమలశెట్టి సాంబశివరావు, ఫరీద్ మస్తాన్,మందపాటి ఆంధ్రెయ,శీలం శ్రీనివాసరావు, భీమా లీలా కృష్ణ, జిట్టా ప్రమీలా రాణి, తులసీ కుమారి,జిట్టా శ్రీనివాసరావు, కారుమురి ఆంజినేష్, రాఘవేంద్ర, రాణి, ప్రసాద్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ మంగమ్మ మృతి పార్టీకి తీరనిలోటు: అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆరంబాక గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పీట మంగమ్మ మృతి పార్టీకి తీరనిలోటు అని టిడిపి నాయకులు,రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని కామినేని వారి పాలెం స్వగృహంలో పీట మంగమ్మ భౌతికయాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే మంగమ్మ కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉన్నతమైందని అన్నారు. మంగమ్మ పెద్ద కుమారుడు పీటా రామన్ ఏపీ హైకోర్టులో సీనియర్ అడ్వకేట్ గా ,చిన్న కుమారుడు పేట న్యూటన్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్నారు. మంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిచి ఈ సందర్భంగా సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు ఎం ఆర్ కే మూర్తి, పూషడుపు కుమారస్వామి ,మత్తి శ్రీనివాసరావు ,నాగుల పున్నారావు, నాగుల నరేంద్ర, సొంటి కోటయ్య, ఈ ఊరి దుర్గాప్రసాద్, రావూరి అప్పయ్య పలువురు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వృద్ధాప్యంలో ఆసరాగా ఉండేందుకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ 4 వేలకు పెంచారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గుర్తు చేశారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేమూరులో నూతనంగా మంజూరైన పెన్షన్ లను ఆనందబాబు పంపిణీ చేశారు.అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్యక్రమాలు అమలకు మంజూరైన రిక్షాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వేమురు గ్రామ సర్పంచ్ సజ్జ శ్రీ లక్ష్మి తిరుపతమ్మ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, తహసిల్దారు సుశీల,ఈ ఓ పి ఆర్ డి శేఖర్, పార్టీ నాయకులు మన్నే పసి,వై సురేంద్ర,బండారు సూరి బాబు, కొండ్రు బుల్లయ్య,పిల్లి మనోజ్ పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


స్వాగతం...
సుస్వాగతం...
ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి మేరకు
సహాయ సహకారాలు అందిస్తూ...
ఎన్నికలలో చెప్పిన మాట ప్రకారం నేడు
"కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ"
కార్యక్రమానికి విచ్చేయుచున్న
రాష్ట్ర మంత్రివర్యులు, మా యువనేత
శ్రీ నారా లోకేష్‌బాబు గారికి
మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు
పువ్వాడి జగదీష్ చంద్రబోస్
పువ్వాడి సుభాష్ చంద్రబోస్
పువ్వాడి బ్రదర్స్
పెద్దఅలవలపాడు పిసిపల్లి మండలం, ప్రకాశం జిల్లా


Reliance
Industries Limited
మా యువనేతకు
స్వాగతం.. సుస్వాగతం
డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి మేరకు
సహాయ సహకారాలు అందిస్తూ...
ఎన్నికలలో చెప్పిన మాట ప్రకారం నేడు
"కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ"
కార్యక్రమానికి విచ్చేయుచున్న
రాష్ట్ర మంత్రివర్యులు,
మా యువనేత
శ్రీ నారా
లోకేష్‌బాబు గారికి
మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు
గాయం తిరుపతిరెడ్డి
మాజీ మండల పార్టీ అధ్యక్షులు,
హనుమంతునిపాడు, ప్రకాశం జిల్లా



## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రత్నం జూనియర్ కళాశాల నందు జరిగిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారం జరిగిన సోషల్ సబ్జెక్ట్ పేపరుతో ప్రశాంతంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 210 మంది విద్యార్థులకు గాను 3208 మంది పరీక్షలకు హాజరైనట్లు అదేవిధంగా రత్నం జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 138మందికి 138 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు రెండు పరీక్షా కేంద్రాల్లో 348 మందికి 346 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరెండెంట్లు షేక్ అబ్దుల్ సుభాని, చావా శ్రీనివాసులు, డిపార్టమెంట్ అధికారులు బాషా, ఖాజారంతుల్లా తెలిపారు. పరీక్షలు విజయవంతంగా ముగియడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## పెన్షన్ల పంపిణీనీ పరిశీలించిన ఎంపీడీవో మస్తాన్ వలి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో మంగళవారం జరిగిన సామాజిక భద్రత పెంచన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, ఈవోఆర్‌డి బ్రహ్మయ్యలు పరిశీలించడం జరిగింది. మండలంలో మొత్తం సామాజిక భద్రత పెన్షన్లు సుమారు 5500కు పైగా ఉండగా వీటిలో 90శాతం పైగా పంపిణీ జరిగినట్లు వారు తెలియజేశారు. సందర్భంగా దద్దవాడ, నల్లగుంట్ల, కొమరోలు గ్రామాలలో జరుగుతున్న పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పరిశీలించి, సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వసంత నవరాత్రి మహోత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సంతపేట సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న వసంత నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. ఆధ్యాత్మిక ఉపన్యాసకలు పొన్నూరు వేంకట శ్రీనివాసులు వసంత నవరాత్రి వైభవంపై ప్రసంగించారు. ఉగాది ప్రారంభంలోనే అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావించి అమ్మవారి ఆరాధన చేయటం వల్ల సమస్థ శుభాలు కలుగుతాయన్నారు. దేవీశరన్నవరాత్రి మహోత్సవాల లాగానే 9 రోజులు అమ్మవారిని తొమ్మిది రూపాల్లో ప్రతిష్టించి అమ్మవారిని వసంత నవరాత్రుల్లో కూడా ఆరాధన చేయాలని కోరారు. ముందుగా మందిరం అధ్యక్షులు అళహరి చెంచల రావు, సెక్రటరీ కృష్ణమోహన్, ఓరుగంటి ప్రసాద్, ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. సుధాకర్ స్వామి, సాయి స్వామి వేద ఆశీర్వచనం అందజేశారు.

# మినీ బైపాస్ ఏర్పాటుకు సర్వే చేయించాలి: మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: టిట్కో ఇళ్లను కలుపుతూ మినీ బైపాస్ ఏర్పాటుకు సర్వే చేయించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పురపాలక కమిషనర్ రవీంద్రకు సూచించారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో మంగళవారం రాత్రి జరిగే కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ భవాని సెంటర్లో ఆగారు. స్థానికులతో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీంద్ర తో ఫోన్లో మాట్లాడారు. అద్దంకి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలంటే మినీ బైపాస్ తప్పదని టిట్కో ఇళ్లను కలుపుతూ మినీ బైపాస్ ఏర్పాటుకు కావలసిన సర్వేను చేయించాలని సూచించారు. 3 ,9, 20 వార్డులలో అసంపూర్తిగా ఉన్న సామాజిక భవనాలను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. పట్టణంలో పారిశుధ్య సమస్య, మంచినీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు.

# సిబ్బందిని అభినందించిన ఐజి త్రిపాటి, ఎస్పి తుషార్ డూడి



బాపట్ల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో సమర్థవంతంగా బందోబస్తు విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని గుంటూరు సౌత్ కోస్టల్ జోన్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాటి, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి లు అభినందించారు. మంగళవారం బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ కొత్తగొల్లపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యాటన నిమిత్త సౌత్ కోస్టల్ జోన్ ఐజి, జిల్లా ఎస్పీ స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సీసీ కెమెరాల ఆధారంగా పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పోలీస్ అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ముందు నుంచే జిల్లా ఎస్పీ అద్భుతమైన ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేసి, నూతన సాంకేతిక విధానాన్ని వినియోగించుకొని హెలిపాడ్ నుండి ప్రజా వేదిక వరకు ప్రతి ఒక్క ప్రదేశం కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మొత్తం బందోబస్తు విదానాన్ని పరిశీలిస్తూ పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసే విధంగా తీసుకున్న చర్యలను ఐజి అభినందించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరు ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించడం వలన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసిందని, హెలిప్యాడ్, సభావేదిక, గ్యాలరీలలో, పార్కింగ్ ప్రదేశాలలో, ట్రాఫిక్ డైవర్షన్ చేసే ప్రదేశాలలో, చెకింగ్ పాయింట్ లలో, ఇతర సెక్టార్ లలో నియమించిన పోలీస్ అదికారులు, సిబ్బంది వారి విధులు అంకిత భావంతో నిర్వహించడం వలనే ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ప్రశాంతంగా ముగిసిందని, బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను బాపట్ల ఎస్పీ అభినందించారు.

# అలసత్వంతో నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: నేటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక పెన్షన్లు ఇంటింటికి పంపిణీ శ్రీకారం చుట్టి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. కానీ అధికారుల నిర్లక్ష్యానికి ప్రజా ప్రతినిధులు అలసత్వానికి పెన్షన్లు పెన్షన్ దారి ఇంటికి చేరక ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నీరు కారిపోతుంది. ఇందుకు ఉదాహరణ బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండ ఓలంలోని అల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సాక్షాత్తు పంచాయతీ కార్యదర్శి ఆట్ల పద్మావతి పెన్షన్ దారులను సచివాలయం పిలిపించుకొని పెన్షన్లు పంపిణీ చేయడం మరి విడ్డూరంగా ఉంది. ప్రశ్నించేవారు లేకపోతే అధికారుల పాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందనంగా ఇష్టారాజ్యం ఉంటుంది. ఇది ఇలా ఉంటే ఖాజీపాలెం గ్రామపంచా యతీ పరిధిలోని కప్పల వారి పాలెంలో పెన్షన్లు వీఆర్వో నాగిరెడ్డి, వీఆర్ఏ హసీనా ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పంపిణీ చేయకుండా రహదారి ప్రక్కనే ఒకచోట ఓ బల్లపై కూర్చొని పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఇదేనా ఇంటింటికి పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయడం పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా మండల స్థాయి అధికారులు స్పందించి పెన్షన్ దారులు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించాలని కోరుతున్నారు.

# అంగన్వాడి టీచర్లకు పెరిగిన పని భారం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామపంచాయతీ శివారు రెడ్ల పాలెం లో అంగన్వాడి టీచర్ పెన్షన్లు పంపిణీ చేస్తూ దర్శనమిచ్చారు.మరిన్ని వివరాల్లోకి వెళితే అల్లూరు గ్రామ సచివాలయం సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఇది నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్త అల్లూరు రెడ్ల పాలెం పెన్షన్లు పంపిణీ చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆట్ల పద్మావతి అంగన్వాడీ కార్యకర్తకు ఆదేశాలు జారీ చేశారు. చేసేది లేక పెన్షన్ పంపిణీ అవగాహన లేక అంగన్వాడీ కార్యకర్త తమ కుమారుడిని వెంటబెట్టుకుని అంగన్వాడి కార్యకర్త కుమారుడు చరణవాణి (ఫోన్) యాప్ ద్వారా ఫోటో తీస్తూ తల్లికి సహకరిస్తుంటే అంగన్వాడీ కార్యకర్తకు పెన్షన్ దారులు పేర్లు వారి ఇల్లు పై అవగాహన లేకపోవడంతో పెన్షన్లు అతి కష్టం మీద పంపిణీ చేశారు. అయితే అల్లూరు రెడ్ల పాలెం లో ఓ అంగన్వాడి కేంద్రం కూడా ఉంది అయితే పెన్షన్ పంపిణీ అంగన్వాడీ కార్యకర్తకు కేటాయించకుండా గ్రామంపై అవగాహన లేని మరో అంగన్వాడి కార్యకర్తకు పెన్షన్లు పంపిణీ చేయాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశాలు జారీ చేయడం ఏమిటని పలువురు మండిపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి తమ సామాజిక వర్గానికి ప్రజలకు మక్కువ ఎక్కువ అని ఇతర సామాజిక వర్గాలపై ఎంత చిన్న సూపు ఏమిటని అధికారి పంచాయతీ కార్యదర్శి తీరిపై బయటకు మింగలేక లోపలికి కక్కలేక కొట్టుమిట్టాడుతున్నారు. అంగన్వాడి టీచర్ చేత పెన్షన్లు పంపిణీ చేయించడంతో అంగన్వాడీలకు పని భారం పెరిగింది. అంగన్వాడి టీచర్లు అంగన్వాడి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పుతారా లేక ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేస్తారా అయోమయంలో అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నారు. అంగన్వాడి కార్యకర్తలకు పెన్షన్లు పంపిణీ పని భారం మోపవద్దని అంగన్వాడి చిన్నారులు కోరుతున్నారు.



## సీఎంను కలసిన ఎస్పి తుషార్ డూడి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసేందుకు మంగళవారం బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ కొత్త గొల్లపాలెం గ్రామంకు విచ్చేయగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాన్ని అందించారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్




నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామజిక భద్రత పెన్షన్ పంపిణి కార్యక్రమంలో మంగళవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్ దారులకి 4వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, యూనిట్ ఇంచార్జి కనగాల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు తెలగాతోటి జాన్సన్, పెంట్యాల కోటేశ్వరరావు, కుంబా పార్వతి, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన ప్రముఖ న్యాయవాది



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది బండి రామ్మూర్తి నాయుడు జనసేన పార్టీలో చేరారు. మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో గుంటూరు జనసేన పార్టీ కార్యాలయంలో రామ్మూర్తి నాయుడు జనసేన పార్టీలో చేరారు. గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, విన్నకోట సురేష్, కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, పట్టణ నాయకులు కారుమూరి అంజినేష్, దాసరి వినోద్, తిరుమలశెట్టి సాగర్, పెద్ది నాగు, బుల్లియ్య పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డిని కలసిన రొండా అంజిరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఇంటిలెక్చ్యువల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రొండా అంజిరెడ్డి మంగళవారం రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని కలిశారు. ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. తనకు పదవీ రావడానికి సహకరించిన వైవికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని వైవి సూచించినట్లు అంజిరెడ్డి తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదవీకి వన్నె తెస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అంజిరెడ్డి తెలియజేశారు.



## ఎన్టీఆర్ భరోసా పేదలకు కొండంత భరోసా: ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చీరాల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ద్వారా ప్రతినెల పేదవాడికి కొన్నంత భరోసా ప్రభుత్వం కల్పిస్తుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య అన్నారు. నియోజకవర్గంలోని గవినివారిపాలెం గ్రామం, వేట పాలెం మసీ సెంటర్ నందు, చీరాల పట్టణం 18,19 వార్డ్ నందు, చీరాల మండలం రామకృష్ణా పురం నందు, వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగల నిర్వహించారు. ఎమ్మెల్యే మాలకొండయ్య పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పెన్షన్ అందజేశారు. పెన్షన్ విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా మోసపూరిత మాటలు చెప్పకుండా.. ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పా రు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత టిడిపి పట్నం అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెక్కులు అందచేత





పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: నల్లమల అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లి పెద్దపులుల దాడులలో చనిపోయిన పశువులకు సంబంధించిన ఆయా పశువుల యజమానులకు అటవీ శాఖాధికారులు మంగళవారం నష్ట పరిహారం చెక్కులను అందజేశారు. స్థానిక ఆటవీశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చింతల, బోడేనాయక్ తాండాలకు చెందిన పలువురు గిరిజన పశు పోషకులకు రేంజి అధికారి జీవన్ కుమార్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కుడుముల పోతయ్యకు రూ.20వేలు, కుడుముల పెద్దక్క రూ.15 వేలు, కుడుములు హనుమక్క రూ.15వేలు, భూమని హనుమక్క 20 వేలు, కుడుముల బయ్యన్న రూ.15 వేలు, బోడే నాయక్ తండకు చెందిన డుమావత్ శ్రీనునాయక్ రూ.20 వేలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల బీట్ ఆఫీసర్ చెన్నయ్య, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా పెన్షన్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని పలుచోట్ల స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు మాడసాని బాలాజీ అన్నారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు బాపట్ల పట్టణంలో స్వయంగా సామాజిక పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. శాసనస భ్యుల ఆదేశానుసారం దమ్మన్నవారిపాలెం సచివాల య సిబ్బంది విఆర్వో పోతురాజు , వెల్ఫేర్ అసిస్టెంట్ భాష, డిజిటల్ అసిస్టెంట్ మధు, ఏఎన్ఎం నాగమణి , విలేజ్ పోలీస్ త్రివేణి ,సచివాలయం సిబ్బంది తో కలసి గ్రామంలోని దివ్యాంగులకు వితంతువులకు వృద్ధులకు పెన్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ ఏమినేని శంకర్ నాయకులు పమిడి బోయిన శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

# విప్లవాత్మక మైలురాయి రిలయన్స్ సిబిజి

- 5ఏళ్లలో రూ.65వేల కోట్ల పెట్టుబడులు
- 2.5లక్షల మందికి ఉపాధి
- నేడు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్‌కు శ్రీకారం



పామూరు, మేజర్‌న్యూస్: 2035 నాటికి భారత్‌లో కర్బన ఉద్గారాలను జీరోస్థాయికి తేవడమే లక్ష్యంగా సాంప్రదాయేతర ఇంధన వనరులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతుంది. ఈ లక్ష్యసాధన కోసం విజనరీ లీడర్ నవ్యాంధ్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగవంతంగా అడుగులు వేస్తుంది. రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో రిలయన్స్ సంస్థ రూ.65వేలకోట్లతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ (సిబిజి) ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా రిలయన్స్ తొలి సిబిజి ప్లాంట్ కు ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండల పరిధిలోని దివాకరపురంలో నేడు మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తోపాటు ఇతర మంత్రులు, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పివిఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ బిజినెస్ సిఇఓ హరీంద్ర కె. త్రిపాటి పాల్గొంటారు. బయో ఇంధన రంగంలో ఇదొక మైలురాయిగా నిలవనుంది. రాబోయే 5ఏళ్లలో రిలయన్స్ ఏర్పాటుచేసే 500 సిబిజి ప్లాంట్లకు అనుబంధంగా ఎనర్జీ ప్లాంటేషన్ ద్వారా 5లక్షల ఎకరాల బంజరు భూమి ఉపయోగంలోకి వస్తుంది. రాష్ట్రంలో 2.5లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావ కాశాలు లభిస్తాయి. అన్నిప్లాంట్లు ఉత్పత్తి ప్రారంభిస్తే ప్రతిఏటా 40లక్షల మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయో గ్యాస్ ఉత్పత్తి అవుతుంది. వ్యవసాయ అవశేషాలు, పారిశ్రామిక వ్యర్థాలు, మున్సిపల్ ఘన వ్యర్థాలు, ఇంధన పంటల ఆధారంగా రిలయన్స్ సంస్థ పాన్ ఇండియా సిబిజి ప్లాంట్లను నిరార్థక భూముల్లో ఏర్పాటు చేస్తుంది. రిలయన్స్ సంస్థ దేశవ్యాప్తంగా 4 ఇంటిగ్రేటెడ్ సిబిజి హబ్‌లను విభిన్న బంజరు భూముల్లో ఏర్పాటుచేస్తుండగా, అందులో ప్రకాశం జిల్లాలో ఒక హబ్ ఏర్పాటుచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం, అనంతపూర్, చిత్తూరు, కడప జిల్లాల్లో అధికంగా బంజరుభూములు ఉన్న ప్లాంతాల్లో సిబిజి ప్లాంట్లను ఏర్పాటుచేస్తారు. రాష్ట్రంలోని నిరార్థక భూముల్లో కేవలం 3నుంచి 4శాతం భూమిలో ఎనర్జీ క్రాప్స్ ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసే లక్ష్యంతో రిలయన్స్ 500 ఇంటిగ్రేటేడ్ సిబిజి ప్లాంట్లను ఏర్పాటుచేస్తోంది. సిబిజి ప్లాంట్, క్యాప్టివ్ ఎనర్జీ ప్లాంటేషన్ కోసం ప్రతి ప్లాంటుకు వెయ్యి ఎకరాల బంజరుభూమి అవసరమవుతుంది. ఒక సిబిజి ప్లాంటు నెలకొల్పడానికి రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ రూ.130 కోట్లు ఖర్చు చేస్తుంది. ఇందులో ప్లాంటు ఏర్పాటుకు రూ.105కోట్లు, సమీప బంజరుభూముల పునరుజ్జీవనానికి రూ.25కోట్లు వెచ్చిస్తుంది. ప్రతి సిబిజి ప్లాంటు ఏటా 7,800 మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ తో పాటు 22వేల మెట్రిటన్నుల హైక్వాలిటీ ఫెర్మినేటెడ్ మాన్యూర్‌ను ఉత్పత్తిచేస్తుంది. దీనిద్వారా 3వేల ఎకరాల భూమిని సారవంతంగా మార్చవచ్చు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 5.5లక్షల బంజరు భూముల్లో హైబ్రిడ్ నేపియర్ గ్రాస్, ఇతర ఎనర్జీ పంట లను పెంచడం ద్వారా ఇంటిగ్రేటెడ్ సిబిజి ప్లాంట్లను నెలకొల్పాలని రిలయన్స్ సంస్థ నిర్ణయించింది. సిబిజి ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఫెర్టిలైజర్ ను ఉపయోగించి నిరార్థక భూములను ఉత్పాదక భూములుగా మారుస్తారు. దీనిద్వారా ప్లాంట్లు నెలకొల్పే ప్రాంతాల్లో యువతకు ఉపాధి లభిస్తుంది. రిలయన్స్ సిబిజి పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు మెరుగవుతాయి. సిబిజి ప్లాంట్‌లకు సమీపంలో ఉత్పత్తి అయ్యే సేంద్రీయ ఎరువుతో సమీప ప్రాంత నిరార్థక భూములను సారవంతంగా మార్చడానికి ఆస్కారమేర్పడుతుంది. భారత్ లో 13 కేటగిరిలకు చెందిన 160 మిలియన్ ఎకరాల బంజరుభూమి ఉండగా, వాతావరణంలో మార్పుల కారణంగా ప్రతిఏటా నిరార్థక భూమి పెరుగు తూ వస్తోంది. దేశంలోని మొత్తం బంజరుభూమిలో 50శాతం భూమి రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనే ఉంది. సిబిజి ప్లాంట్ల ఏర్పాటు ద్వారా పెద్దఎత్తున పారిశ్రామికీకరణ జరిగి జిడిపి వృద్ధి చెందుతుంది. అన్ని సిబిజి ప్లాంట్లలో ఉత్పత్తి ప్రారంభమైతే రోజుకు 9.75 లక్షల ఎల్ సివిలను నింపుతుంది. మొత్తం ఇంధన అవసరాల్లో 5శాతాన్ని భర్తీ చేస్తుంది. సిబిజి ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే 110లక్షల మెట్రిక్ టన్నుల సేంద్రీయ ఎరువు ద్వారా 15లక్షల ఎకరాల భూములను సారవంతంగా మార్చేందుకు ఉపకరిస్తుంది.

# రైతులు రీసర్వేని సద్వినియోగం చేసుకోండి

**తహసీల్దార్ యూ.విజయభాస్కర్**



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామ ఇలాకాలో గల రెవిన్యూ భూ రీ సర్వేపై తహసీల్దార్ యూ.విజయ భాస్కర్ రీ సర్వే అవగాహన ర్యాలీని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించారు అనంతరం చెన్నారెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో రీ సర్వేపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి భూ యజమానులు రీ సర్వేని సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల 3వ తేది నుండి ప్రతి రైతుకు దశల వారీగా నోటీసులు ఇచ్చి రీ సర్వే చేస్తామని, వివాదంలో ఉన్న కోర్టులో ఉన్న భూములను డిస్ప్యూట్‌లో ఉంచటం జరుగుతుంది అని అన్నారు మొత్తం 3651 ఎకరాల భూమి కలదని 365 సర్వే నంబర్లు కలవని అందులో ప్రభుత్వ భూమి 1385.63 ఎకరాలు, పట్టా భూమి 2150 ఎకరాల భూమి కి రీసర్వే కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుందురు సత్యనారాయణ రెడ్డి, కోటపాటి వెంకటరెడ్డి, అరికట్ల వెంకటేశ్వర రెడ్డి,మండల సర్వేయర్ శ్రీవాణి, విఆర్ఓ శివకాసి, మల్లిఖార్జున, సర్వేయర్లు ఎర్వ మస్తాన్, బీసా మణిక్రిష్ణ, గోలమారి రవీంద్ర రెడ్డి, టి.వెంకటరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దివాకరపురం సభను విజయవంతం చేయండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రపంచం స్థాయి సంస్థ రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ పీసీపల్లి మండలం దివాకర్ పల్లిలో జరిగే భూమి పూజ కార్యక్రమంకు మంత్రి నారా లోకేష్, అనంత్ ముకేష్ అంబాని, శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో హాజరు కానున్నారు. నేడు ఉదయం 8 గంటలకు తప్పక సభా ప్రాంగణంకు హాజరు కాగలరు అని హనుమంతునిపాడు మండలం ప్రతి గ్రామం తిరిగి వివరిస్తున్నా క్రమంలో ముప్పలపాడు, పంచాయతీ నందు వివరిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారావుకి అంబేద్కర్ సేవా రత్న పురస్కారం ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: తూర్పునాయుడు పాలెం గ్రామంలో, రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి డా.బిఆర్.అంబేద్కర్ సేవా రత్న పురస్కారం అందుకున్న కెవి కృష్ణారావుకి దళిత ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభినందనలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ బాటలో నడుస్తూ, ఎంతోమంది విద్యార్థులను చైతన్యం చేస్తూ, అనేక ఉద్యమాల్లో పాల్గొని అనేక గ్రామాలను చైతన్యం చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల ప్రజలను రాజకీయ చైతన్యం చేస్తూ,ఒక ప్రక్క జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణకు మాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గా కొనసాగుతూ, ముందుకు కొనసాగుతూ, దళితుల ఐక్యతకి పాటుపడుతున్న కృష్ణారావుకి, గౌతం, బ్రహ్మయ్య, టీ.క్రాంతి, శ్రీకాంత్, రామకోటయ్య, అంచుపోగు శ్రీను, వెంకట్రావు, శ్యామ్, జమ్మలపాలెం గ్రామానికి చెందిన కెవి కృష్ణారావుకి రాష్ట్రస్థాయి అవార్డు పొందటం అభినందనీయమని, గ్రామస్తులు నియోజవర్గ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎమ్మెల్యే కొండయ్యకు సీఎం ఆత్మీయ పలకరింపు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ పర్చూరు నియోజకవర్గ చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన పేదల సేవా కార్యక్రమం జరిగింది. సీఎంకు స్వాగతం పలికేందుకు హెలిపాడ్ వద్దకు చేరుకున్న ప్రజా ప్రతి నిధులు అధికారులు చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్యను ఆత్మీయంగా పలకరించారు. నవ్వుతూ స్వల్ప సమయంలో ఎమ్మెల్యే కొండయ్యతో రెండు మాటలు మాట్లాడి సభ వద్దకు సీఎం బయలుదేరి వెళ్లాడు.

## పశువుల త్రాగునీటి కోసం తొట్ల నిర్మాణం

**- భూమి పూజ చేసిన ఎంపీపీ శ్రీనివాసరావు**



తాళ్లూరు, మేజర్‌న్యూస్: వేసవికాలం దృష్టిలో పెట్టుకొని పశువులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయుటకు తొట్లు నిర్మాణానికి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు భూమి పూజ చేశారు. మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామంలో మంగళవారం అధికారులు భూమి పూజ నిర్వహించారు. మండలంలోని 16 పంచాయతీలకు 16 నీటి తోట్లు నిర్మించనున్నట్లు ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు అన్నారు. ఒక్కొక్క తొట్టి నిర్మాణానికి 33 వేలు రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఏపీవో మురళి అన్నారు. పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, యం.రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, యాతం శ్రీనివాసరెడ్డి, రాచకొండ వెంకటరావు, మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, రామ లక్ష్మయ్య, చాట్ల డాని, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









# పేదలు ఆనందంగా జీవించాలి

## సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు - పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సుపరిపాలన

## ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిపుచ్చుకోవాలి - కొత్తగొల్లపాలెం 'పేదల సేవ' సభలో సిఎం చంద్రబాబు నాయుడు

చినగంజాం, మేజర్‌న్యూస్: పేదల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం చినగంజాం మండలంలోని కొత్త గొల్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన 'పేదల సేవ' కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, సెర్ప్ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే వివిధ పథకాల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారుల జీవన స్థితిగతులపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడికల్ వికలాంగత్వం గల కోణంకి గ్రామానికి చెందిన తాళ్లూరి జకరయ్య, నాగులపాలెం, ఉప్పుటూరు గ్రామం, పర్చూరు మండలానికి చెందిన మోహన్‌రావులకు చిలకలూరి పేటకు చెందిన అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ అందజేసిన స్కూటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. ఒక్కొక్క స్కూటీకి ఒక లక్ష యాభై వేలు చొప్పున మొత్తం రూ.3 లక్షలు ఖర్చయిందని తెలిపారు. లబ్ధిదారుల స్థితిగతుల గురించి అయన అడిగి తెలుసుకున్నారు.

### పర్చూరు నియోజకవర్గానికి సీఎం వరాలు

పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు షిప్ బిల్డింగ్, షిప్ రిపేరింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని సీఎం చెప్పారు. అలాగే నాగార్జున సాగర్ కాలువ ఆధునీకరణ పనులు, నూతన ఎన్సీపీ కార్యాలయం, షాదీఖానాలు, దర్గాల ఆధునీకరణ పనులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం, బీసీ, ఓసీలకు శ్మశాన వాటికల నిర్మాణం, రూ. 9.10 కోట్ల వ్యయంతో జాతీయ రహదారి నుంచి వలపర్ల ఇండస్ట్రియల్ పార్క్‌కు డబుల్ రోడ్డు, వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్, ఇంకొల్లు-మార్టూరు-పర్చూరులో ఆటోనగర్ ఏర్పాటుకు అనుమతులు, కొమ్మూరు కాలువ భూ సేకరణకు రూ. 5 కోట్లు మంజూరు, పర్చూరు-కారంచేడు-ఇంకొల్లు-చినగంజాం లో మూడు వ్యవసాయ మార్కెట్లు, ఇంకొల్లులో డ్రైనేజ్ సమస్య పరిష్కారం సహా నియోజకవర్గానికి ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి పేదలకు వైద్యానికి ఆర్థిక సాయం వంటి అన్ని పనులకు ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు మంజూరు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.






### మార్గదర్శులకు సీఎం అభినందన

పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొచ్చిన విక్రమ్ నారాయణరావు, వసంత శ్రీనివాసరావును సీఎం చంద్రబాబు అభినందించారు. దాతలిద్దరూ చెరో 15 కుటుంబాలను దత్తత తీసుకుని వారి బాగోగులు చూసుకోనున్నారు.

### పోలీస్ అయ్యి ప్రజల్ని రక్షించాలి

కొత్తగొల్లపాలెంలో మానసిక దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి ఇంటికి పింఛను అందించేందుకు సీఎం వెళ్లారు. సుభాషిణి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఆమె తల్లికి ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుభాషిణి చెల్లెలు భరణిని ఏం చదువుకుంటున్నావ్, ఏం కావాలనుకుంటున్నావని సీఎం అడిగారు. భరణి సమాధానం ఇస్తూ.. తనకు పోలీస్ అవ్వాలని ఉందని చెప్పింది. జనాల్ని బాగా కొట్టొచ్చు అని పోలీస్ అవుదామనుకుంటున్నావా అని నవ్వుతూ అన్నారు. పోలీస్ అయ్యి ప్రజల్ని కాపాడాలని సీఎం సూచించారు. చదివించుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని కుటుంబ సభ్యులు తెలపగా ఆమెను కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ఇష్టపడి చదువుకోవాలి

మరో లబ్ధిదారు బత్తుల జాలమ్మ గృహానికి వితంతు పెన్షన్ పంపిణీ చేశారు. జాలమ్మ ఇల్లు శిథిలావస్థకు చేరడంతో చూసి చలించిపోయిన సీఎం వెంటనే గృహాన్ని మంజూరు చేయడంతో పాటు గ్యాస్ కనెక్షన్ కూడా ఇవ్వాలని ఆదేశించారు. కుటుంబం ఆర్థికంగా నిలదొక్కునేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఏం చదవు కుంటున్నావని జాలమ్మ చిన్నకుమారుడుని ప్రశ్నించగా పదో తరగతి మధ్యలో నిలిపేశానని చెప్పారు. చదువుకుంటావా అని సీఎం అడగ్గా... చదువు రాదు అని అతను తిరిగి సమాధానం ఇచ్చాడు. ఎందుకు రాదు, మేమంతా వచ్చి చదువుకున్నామా, ఇష్టపడి చదవుకున్నాం అని అన్నారు. చదవు రాదని మనసులో పడితే రాదని, వస్తుందంటే వస్తుందని అన్నారు. ఎప్పుడూ గొర్రెలు మేపడమే కాదు, పైస్థాయికి రావాలని సీఎం చంద్రబాబు సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, చీరాల శాసనస భ్యులు ఎంఎం కొండయ్య, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, మాల కార్పొరేషన్ ఛైర్మన్ విజయ కుమార్, దర్శి టిడిపి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సెలగల రాజేష్ బాబు, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, తదితరులు పాల్గొన్నారు.



















# మచ్చలేని ప్రజా సేవకుడు 'ఏలూరి'

చినగంజాం, మేజర్‌న్యూస్: మచ్చలేని ప్రజా సేవకుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్త గొల్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన 'పేదల సేవ' సభలో సిఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. పర్చూరు నియోజకవర్గంలో ఏలూరి చేస్తున్న పనితీరును మెచ్చుకున్నారు. ఏలూరి సాంబశివరావు పర్చూరు శాసనసభ్యునిగా ఉండటం మీరు అదృష్టంగా భావించాలన్నారు. మచ్చలేని వ్యక్తిగా, నిజాయితీకి నిలువుటద్దంగా పారదర్శకవంతమైన సేవలు ప్రజలకు అందిస్తూ ప్రజలతో శభాష్ అనిపించుకుంటున్నారని కొనియాడారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తూ సమర్థవంతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడంలో ఎమ్మెల్యే ఏలూరి విజయవంతంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకులు ఉన్నచోట పెద్ద పెద్ద ఎత్తున మెజారిటీ వస్తుంది... దానికి ఎమ్మెల్యే ఏలూరి ఉదాహరణ అన్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని



తెలుగుదేశం పార్టీకి సాంబశివరావు కంచుకోటగా మార్చాడని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మొదటిలో అగ్రికల్చర్ ఎంప్లాయిగా నేను నాటే చెట్టుగా నీళ్ళు అందించిన ఏలూరి నేడు మూడు సార్లు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించడం నాకు చాలా గర్వంగా ఉందన్నారు. 2012 నుంచి ఈరోజు వరకు నమ్మిన సిద్ధాంతాలను వదిలిపెట్టకుండా ప్రజలకు స్వచ్ఛంద సేవకుడై అనేక రకాల ఉచిత సేవలు అందించడం చాలా హర్షణీయం అన్నారు. కమిట్మెంట్ ఉన్న నేతగా ఏలూరి ఎదిగిన విధానాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపార రంగంలో రాణిస్తూ, ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సేవకునిగా పనిచేస్తూ ప్రజలతో ఆశీర్వదింపబడుతున్న ఏలూరి భవిష్యత్తులో ఇంకా ఎదగాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు.

### ర్యాంకింగ్‌లో పర్చూరు భేష్

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నింటిలో అగ్రగామిగా నిలిచాడు. ఇక్కడ కూడా వెనుకబాటులో లేరు. తన దగ్గర ఉన్న రిపోర్టులలో సమర్థవంతతను నిరూపించుకున్నాడని చంద్రబాబు పేర్కొన్నారు. క్లస్టర్ యూనిట్ బూతులు ర్యాంకింగ్‌లో పర్చూరు మూడో స్థానంలో నిలిచిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. లీడర్‌షిప్ పటిష్టంగా తయారు చేసి పర్చూరును కంచుకోటగా మార్చాడని కితాబ్ ఇచ్చారు.







- పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి పనితీరు భేష్
- ఎనర్జిటిక్ నేత ఎమ్మెల్యే ఏలూరి అంటూ కితాబు
- ఏలూరిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి
- నిజాయితీగా ప్రజలకు పారదర్శక సేవలు
- నాటి నుంచి నేటి వరకు నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు స్వచ్ఛంద ఉచిత సేవలు
- ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయంతో హిస్టరీ
- ఎప్పుడు కలిసినా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలపైనే సంభాషణ
- ఏలూరి అడిగిన ప్రతి సమస్యను పరిష్కరిస్తా
- పర్చూరును టిడిపి కంచుకోటగా మార్చిన ఏలూరికి అభినందనలు
- కొత్తగొల్లపాలెం 'పేదల సభ'లో సీఎం చంద్రబాబు నాయుడు



## ఏపీ మెడికల్ కౌన్సిల్ నెంబర్ గీత ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టిడిపి నాయకులు






పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ గా డాక్టర్ స్వర్ణ గీత విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూని వర్సిటీలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో మాజీ సర్పంచ్ కాటూరి నారాయణరావు, టిడిపి జిల్లా కార్యనిర్వ కార్యదర్శి పాల్ల నరసింహారావు యాదవ్, పొదిలి నీటి సంఘం అధ్యక్షులు చాగంటి వెంకట్రావు, దత్తులూరి వెంకట్రావు, టెంట్ హౌస్ సుబ్బయ్య, కంచర్ల శీను, పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, వేటూరి సుబ్బరాయుడు, గోపాలకృష్ణ, పివి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం డాక్టర్ స్వర్ణగీత, ప్రముఖ న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు దంపతులకు శాలువాలు కప్పి ,పూలమాలలు వేసి, బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## కొండ మంజులూరు హైస్కూల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలుగా విద్యార్థులు




పంగులూరు, మేజర్‌న్యూస్: స్కౌట్ బృంద సభ్యులు రాబోవు కాలంలో అవసరమైన సందర్భాల్లో సమాజానికి వారి సేవలను అందిస్తూ సేవా భావాన్ని సమాజంలో పెంపొందించడంలో కృషి చేస్తారని కొండ మంజు లూరు హెచ్ఎం ఇమ్మడిశెట్టి అనిత అన్నారు. పంగులూరు మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులను స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలుగా మంగళవారం ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంచాలకుల ఉత్తర్వుల అనుసరించి ఈబృందాలుగా ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. బాలుర స్కౌట్స్ బృందానికి "స్టెల్లార్ స్కౌట్ యూనిట్ "గా, బాలికల బృందానికి "ఎలైట్ గైడ్స్ కంపెనీ" గా నామకరణం చేసినట్లు ఆమె చెప్పారు. బాలుర యూనిట్ కు స్కౌట్ మాస్టర్ గా పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎం.వేణు, బాలికల యూనిట్కు గైడ్ కెప్టెన్‌గా క్రాఫ్ట్ ఉపాధ్యాయిని ఎన్.అనురాధ వ్యవహరిస్తారని చెప్పారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పంగులూరు గ్రామానికి బుధవారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ గోరంట్ల అనిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. పంగులూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కొత్త విద్యుత్తు లైను పనులు జరుగు తున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుండంచర్ల గ్రామంలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు కార్యక్రమాన్ని ఉదయం 7.00 గంటలకు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, తెలుగు యువత అధికార ప్రతినిధి ప్రారంభించారు.వృద్ధాప్యలకు, వితంతువులకు వికలాంగులకు, ప్రతి ఇంటింటికి తిరిగి పింఛన్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతగుంట్ల రాజేశ్వర రెడ్డి, తెలుగు యువత అధికార ప్రతినిధి నందిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, 245వ బూత్ ఇన్చార్జి రొక్కం వేమరెడ్డి, గ్రామం పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ పింఛన్ల కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేద కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు**

**ఇచ్చిన మాట ప్రకారమే ఒకటో తేదీ పింఛన్లు పంపిణీ**

**పైడిపాడులో లబ్ధిదారులకు పింఛన్లు నగదు పంపిణీ చేసిన మంత్రి డోల శ్రీబాలవీరాంజనేయస్వామి**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పేదరికం లేని సమాజమే తమ ప్రభుత్వ ధ్యేయమని, పి 4 మార్గదర్శి, బంగారు కుటుంబం కాన్సెప్ట్‌తో రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని పైడిపాడులో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు మంత్రి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రతినెలా 1వ తేదీ ఉదయాన్నే పేదల తలుపు తట్టి పింఛన్లు ఇస్తున్నాం. రూ. 2,722 కోట్లతో ప్రతి నెలా 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. రూ1000 పింఛన్ పెంచడానికి జగన్ కి ఐదేళ్లు పట్టింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ రూ. 4 వేలకు పెంచాం. వికలాంగులకు రూ.1500 ఉన్న పింఛన్ ని రూ 3 వేలకు పెంచింది తెలుగుదేశమే, ఆ రూ.3 వేలను మళ్లీ రూ. 6వేలకు పెంచింది చంద్రబాబు నాయుడే. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ 9 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి వెళ్ళిపోయింది. చంద్రబాబు నాయుడు తన పాలనా దక్షతతో ఓ వైపు జగన్ చేసిన అప్పులు తీరుస్తూ మరో వైపు సంక్షేమం,అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పేదరికం లేని సమాజమే మా ప్రభుత్వ ధ్యేయం. పి 4 మార్గదర్శి, బంగారు కుటుంబం కాన్సెప్ట్‌తో రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. సమాజంలో 10శాతం ఉన్న ధనవంతులు 20శాతం ఉన్న పేదలను అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలి. ఏప్రిల్ నెల సంస్కరణ వాదుల మాసం. డా.బి. ఆర్ అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, చంద్రబాబు నాయుడు వంటి సామాజికవేత్తలంతా ఈ నెలలోనే పుట్టారని వారి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు.

# మంత్రి నారా లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

**నేడు దివాకరపల్లెలో రిలయన్స్ సిబిజీ ప్లాంట్‌కి భూమి పూజ**

**రాష్ట్ర మంత్రి నారా లోకేష్, అనంత్ అంబానీలు రాక**


**పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలి**

**ఎమ్మెల్యే ఉగ్రతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**





పిసిపల్లి, మేజర్‌న్యూస్: పిసి పల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ఈనెల 2న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు అనంత్ అంబానీ తదితరులు వస్తున్న నేపథ్యంలో అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగ ళవారం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు డా. ఉగ్ర నరసింహ రెడ్డి,




జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణలతో కలిసి సభా వేదిక వద్ద జిల్లా అధికారులతో సమావేశమై మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వనరులు అభి వృద్ధిశాఖ మంత్రి



విచ్చేయుచున్న నేపథ్యంలో సదరు కార్యక్ర మానికి సంబంధించి కేటాయించిన విధులను తూచాతప్పకుండా పాటిస్తూ అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్ర మాన్ని పర్యటన విజయ వంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి, జనరల్ పబ్లిక్ పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి వస్తున్న వివిఐపిలకు, విఐపిలకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డితో కలసి హెలిప్యాడ్, బ్యారికేడింగ్, పార్కింగ్, సభా వేదిక, సీటింగ్ ఏర్పాట్లు తదితర ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కనిగిరి ఆర్డీఓ కేవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# మంత్రి లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలి

**పర్యటన సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు చేపట్టాలి**
**భద్రతా లోపం ఎక్కడా తలెత్తకుండా చూడాలి**
**పోలీసు అధికారులతో ఎస్పీ ఏఆర్ దామోదర్**
**భద్రతా ఏర్పాట్లు, సభ స్థలి, హెలిప్యాడ్ ప్రాంతాలు పరిశీలన**

పిసిపల్లి, మేజర్‌న్యూస్ : పిసి పల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి నేడు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు అనంత్ అంబానీ తదితరులు విచ్చేయుచున్న సందర్భంగా ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జిల్లా అధికారులు పరిశీలించారు. అనంతరం పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. హెలిప్యాడ్ ప్రదేశం, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి, జనరల్ పబ్లిక్ పార్కింగ్, చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. చుట్టూ ఉన్న ప్రదేశాలను డ్రోన్ కెమెరాతో జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వీవీపీల వాహనాల రాక, సభా స్థలంలో డయాస్, పార్కింగ్ ఏరియా, హెలిప్యాడ్ నుంచి డయాస్ వరకు ఉన్న రూట్ ను, స్టాల్స్ ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, మంత్రి పర్యటన సజావుగా జరిగేలా భద్రతా, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మంత్రి నారా లోకేష్ వచ్చే ప్రదేశం, వెళ్ళే ప్రదేశంలో ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూమి పూజ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి,అరెవి రమణారెడ్డి, పిసిపల్లి ఎస్సై కోటయ్య, సిబ్బంది ఉన్నారు.

## సముద్ర స్నానానికి వెళ్లి యువకులు గల్లంతు

**రక్షించి ఒడ్డుకు తెచ్చిన మెరైన పోలీసులు**
**ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా ఒకరు మృతి**
**మరో యువకునికి చికిత్స అందిస్తున్న వైద్యులు**



బాపట్లజిల్లా చీరాల, మేజర్‌న్యూస్: చీరాల స్నేహితులతో సరదాగా సేద తీరేందుకు సముద్ర స్నానాలకు విడివిడిగా వచ్చిన ఇరువురు యువకులు అలల తాకిడికి గురై ఓ యువకుడు మృతి చెందగా మరో యువకుడు గల్లంతైన సంఘటన వేటపాలెం మండలం రామాపురం సముద్రతీరంలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ ఘటన పై మెరైన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు పర్చూరు మండలం నెప్రూ కాలనీ కు చెందిన చుక్క వంశీ(25) అనే యువకుడు తోటి స్నేహితులతో రామాపురం తీరంలో సముద్రస్నానం చేస్తుండగా అలల తాకిడికి గురైయ్యారు. స్థానికులు గమనించి మెరైన్ పోలీసుల సాయంతో ఒడ్డుకు తీసుకువచ్చి వంశిని హుటా హుటిన చీరాల ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు.ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.ఇదిలా ఉండగా అదే ప్రాంతంలో పల్నాడు జిల్లా పసుమర్రు గ్రామానికి చెందిన 43 మంది యువకులు సముద్ర స్నానం చేసేందుకు రామాపురం తీరకు చేరుకున్నారు.అయితే వీరందరూ సముద్రంలో స్నానాలు చేస్తుండగా అలల తాకిడి పెరగడంతో ఎస్ కె రహమతుల్లా గల్లంతయ్యాడు. అది గమనించిన తోటి స్నేహితులు సమాచారాన్ని వెంటనే అందుబాటులో ఉన్న మెరైన్ పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే స్పందించి మెరైన్ పోలీసులు సముద్రంలోనికి లైఫ్ జాకెట్, ట్యూబ్‌ల సాయంతో చాకచక్యంగా వ్యవహరించి రహమతుల్లాను కాపాడే సపర్యలు చేసి చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. గల్లంతైన తన స్నేహితుడును నారాయణ పోలీసులు కాపాడడంతో తోటి స్నేహితులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## 95శాతం పించన్ పంపిణీ పూర్తి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని 20 గ్రామ పంచాయితీల పరిధిలో ఉన్న 24 గ్రామాల్లో మంగళవారం చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 95శాతం పూర్తి చేసినట్టు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. 15 సంవత్సరాల పరిధిలో సిబ్బంది ద్వారా ఈపించన్ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఒకటవ తేదీ సాయంత్రం కల్లా పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యం ప్రభుత్వం సేకరం పెట్టిందని మరోసారి ఎంపీడీవో తెలిపారు.




## పశువుల నీటి తొట్లుకు భూమిపూజ : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఈవేసవి కాలంలో పశువులకు నీటితోట్లు ఏర్పాటు చేసుకోవలసిన ప్రాధాన్యత ఎంతైనా ఉందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీఅన్నారు. మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో మంగళవారం పశువుల నీటితొట్లుకు భూమి పూజ చేసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు రానున్న వేసవిలో పశువులకు తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా నీటితోట్లు ఎంతో ఉపయోగపడతా యని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామా లలో పశువులకు నీటితోట్లు ఏర్పాటు చేసుకు నేందుకు సహకారం అందించడం జరుగుతుంద న్నారు. అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో కూడా ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని అభివృద్ధి వైపు పయనించాలని అందుకు మీ అందరి సహ కారం కావాలని లక్ష్మీ కోరారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ సర్పంచులు బద్రి గోపాల్ రెడ్డి, నిడమానూరి శ్రీను, చౌదరి, ఇందూరి పిచ్చి రెడ్డి, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, పుల్లచెరువు చిన్న, ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ అధికారులు, క్లస్టర్స్, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు టిడిపి నాయకులు, నాయుడుపాలెం గ్రామ టిడిపి నాయకులు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అందిస్తున్న పథకాలను అడిగి తెలుసుకున్న ఖలీఫాతుల్లా భాష



మద్దిపూడి, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశంలోని కార్మికులకు అందజేస్తున్న పథకాలను వాటి అమలు తీరుని జిల్లా ఉప కార్మిక కమీషనర్ గాయత్రీదేవిని మంగళవారం భారతీయ జనతా మజ్దూర్ సెల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లా బాషా అడిగితెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఈ -శ్రమ్ కార్డు మరియు అన్ని రకాల కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఏమి పథకాలు అందజేశాయో వాటి వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ -శ్రమ్ కార్డును జిల్లా లో అసంఘటిత కార్మికులు సామాజిక భద్రత, ఉద్యోగ అవకాశాలు మరియు ఆర్థిక చేరికను పొందేలా చూడడమే ఈ పథకం లక్ష్య మన్నారు. ఈ పథకాన్ని లక్ష్యంగా తీసుకొని భారతీయ జనతా మజ్దూర్ సెల్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్వర్యంలో సాధ్యమైనంత ఎక్కువ మందిని ఈ -శ్రమ్ కార్డులను ప్రతి కార్మికుడు పొందే విధంగా కృషి చేస్తామని దానికి కార్మిక శాఖ పూర్తి సహకారం అందిసుంద న్నారు. త్వరలో ఈ-శ్రమ్ పథకాన్ని గురించి భారతీయ జనతా మజ్దూర్ సెల్ అధ్వర్యంలో ఎవర్నీస్ ప్రోగ్రామ్ పెడ తామని అర్హులైన వారికి ఈ -శ్రమ్ కార్డులు పంపిణి చేస్తామని చెప్పారు. 60ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత, లబ్దిదారులు నెలవారీ హామీతో కూడిన పెన్షన్ పొందేందుకు అర్హులన్నారు. మరణ బీమా రూ. 2,00,000 మరియు ఆర్థిక సహాయం రూ. కార్మికుడికి పాక్షిక వైకల్యం ఉంటే 1,00,000 రూపాయలు అందుతాయన్నారు.ఒక లబ్దిదారుడు ప్రమాదం కారణంగా మరణిస్తే, జీవిత భాగస్వామికి అన్ని ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో భారతీయ జనతా మజ్దూర్ సెల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. సిద్దాంబీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుకు నూకసాని స్వాగతం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గం చిన్న గంజాం మండలంలోని కొత్త గొల్లపల్లి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం కోసం విచ్చేసిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని హెలిప్యాడ్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ స్వాగతం పలికారు.

## పింఛన్ పంపిణీలో సీఎంతో వేగేశన



బాపట్ల మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గం చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయితీ కొత్త గొల్లపాలెం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి గులాబీ పువ్వుఅందించారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ. అనంతరం సీఎంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన బీఎస్పీ

బాపట్ల మేజర్ న్యూస్: వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు ముందుకొచ్చిన బహుజన సమాజ్ పార్టీ. పోలీస్ స్టేషన్, సబ్ రిజిస్టర్ కార్యాలయం కొడాలి ప్రాంతంలో నియోజకవర్గంలోని ప్రజలు అనేక పనుల నిమిత్తం వచ్చిన వారికి గొంతు తడిపేందుకు చల్లటి నీళ్లు అందించేందుకు బీఎస్పీ పార్టీ నూతన చలి వేంద్రాన్ని బిఎస్పి పార్లమెంట్ ఇంచార్జ్ కాగిత కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మహాత్మ జ్యోతిరావు పూలే మినరల్ వాటర్ చలివేంద్రం ను ప్రారంభించారు. చలివేంద్రానికి కావలసిన వనరులు ఏర్పాటు చేసిన గుదే రాజారావు బిఎస్పి బాపట్ల అసెంబ్లీ ఇన్చార్జ్. మాల మహానాడు నాయకుడు శీలం రోజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.


మా యువనేతకు
స్వాగతం... సుస్వాగతం
ఎన్నికలలో చెప్పిన మాట ప్రకారం నేడు
"కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ"
కార్యక్రమానికి విచ్చేయుచున్న
రాష్ట్ర మంత్రివర్యులు, మా యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ నారా లోకేష్‌బాబు గారికి
మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు
Reliance Gas
కోటపాటి జనార్ధన్ రావు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి
కనిగిరి నియోజకవర్గం